# సాంఘిక శాస్త్రం పేపర్-1 మోడల్ పేపర్

(Max.Marks:50) [Time:2.45 Hrs.]

## సెక్షన్ - I

సూచనలు:

1. కింది 12 ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలో రాయండి.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు. **12 × ½ = 6 మార్కులు.**

1. హిమాలయాలలో మూడు సమాంతర శ్రేణులు కలవు.
   • శివాలిక్ శ్రేణి • హిమాచల్ శ్రేణి • ––––
   మూడో శ్రేణి పేరు రాయండి.
2. భారతదేశం ప్రామాణిక కాల రేఖాంశం ఏది?
3. కింది వానిలో సింధూనది ఉపనది:
   గండక్, రామ్ గంగ, కోసి, రావి.
4. మొదటి జతలోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండో జతను పూరించండి.
   నైరుతి రుతుపవన కాలం: జూన్ –సెప్టెంబర్ :: ఈశాన్య రుతుపవన కాలం : ?
5. కింది వాటిని జతపరచండి :

| | |
|---|---|
| i. పశ్చిమ విక్షోబాలు | a. అతి నీలలోహిత కిరణాలు |
| ii. అల్పపీడన పరిస్థితులు | b. అండమాన్ దీవులు |
| iii. ఓజోన్ పొర | c. రబీ |
| iv. మీథేన్ | d. హరిత గృహ ప్రభావం |

6. కింది వాక్యాలను పరిగణించండి.
   1. భారత దేశ జనసాంద్రత 382
   2. తక్కువ జనసాంద్రత గల రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్
   3. అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం పశ్చిమ బెంగాల్
   పై వాక్యాల్లో సరైంది ఏది?
7. భూమిని కొలవడంలో ప్రామాణికమైన కొలమానం ఏది?
8. ''అంత్యోదయ కార్డు'' ఎవరికి ఇస్తారు?
9. పట్టికను పరిశీలించి కింది ప్రశ్నకు సమాధానమివ్వండి.

**డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలీరేట్లు (రూ.లలో)**

| కార్మికులు | దున్నడం | విత్తడం | కలుపు తీయడం | నాట్లు వేయడం | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

ఏయే పనుల్లో స్త్రీ, పురుషుల వేతనాల్లో వ్యత్యాసం ఉంది.

10. కృష్ణా నది జలాలను ఏయే రాష్ట్రాలు పంచుకుంటున్నాయి?
11. సేంద్రీయ వ్యవసాయానికి మారాలని నిర్ణయించుకున్న రెండో రాష్ట్రం ఏది?
12. నీలగిరులు, హిమాలయాలు, వింధ్య పర్వతాలు, ఆరావళి పర్వతాలు ఇవ్వబడిన పర్వతాలు అవి ఉన్న ప్రదేశం ఆధారంగా దక్షిణం నుంచి ఉత్తరానికి అమర్చి రాయండి.


## సెక్షన్ – II

సూచనలు:

**కింది 8 ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలో రాయండి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**
**8 × 1 = 8 మార్కులు.**


13. వ్యవస్థీకృత రంగం అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
14. సూచన : ఇచ్చిన గ్రాఫును పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

**లింగ నిష్పత్తి, 1951 2001**




i. ఏ సంవత్సరంలో లింగ నిష్పత్తి ఎక్కువగా ఉంది?
ii. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

15. కింద ఇచ్చిన మ్యాపు ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.





i) ఎన్ని దేశాల్లో బ్రహ్మపుత్రా నది ప్రవహిస్తోంది?
ii) హిమాలయాల్లో ఆవిర్భవించిన గంగానది ఉపనదులు ఏవి?

16. వేసవి ముగిసే సమయంలో దక్కన్ పీఠభూమిలో పడే వర్షాన్ని ఆంధ్రప్రదేశ్‌లో స్థానికంగా ఏమంటారు?
17. ఆర్థిక, బీమా, స్థిరాస్తి, రవాణా, సమాచార ప్రసారాలు మొదలైన అంశాలు ఆర్థిక వ్యవస్థలో ఏ రంగం కిందికి వస్తాయి?
18. DDAను విస్తరించండి.
19. జనాభా పెరుగుదలను అరికట్టడానికి ఏవైనా రెండు పరిష్కార మార్గాలను సూచించండి.
20. ''మనం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలన్నిటికి మానవుడే కారణం. ప్రకృతిలో నివసిస్తున్న ఇతర జంతువులు, పక్షులు కారణం కాదు.'' దీనితో నీవు ఏకీభవిస్తావా? – వ్యాఖ్యానించండి.

## సెక్షన్ - III

**సూచనలు : కింది 8 ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలో రాయండి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 8 × 2 = 16 మార్కులు.**

21. పశ్చిమ ఆసియా దేశాలలో భారతదేశం నుంచి నైపుణ్యం లేని కార్మికులనే ఎందుకు కోరుకుంటున్నారు?
22. పర్యావరణ పరిరక్షణపై ఏవైనా నాలుగు నినాదాలను రాయండి.
23. భారత దేశ ప్రజలు ప్రపంచీకరణ వలన ఏవిధంగా లాభపడ్డారు?
24. జాతీయ ఆహార భద్రత చట్టం గురించి రాయండి.
25. కేరళలో ఎండోసల్ఫాన్ వివాదం గురించి రాయండి.
26. ఒక పనికి ఆడవాళ్ల కంటే మగవాళ్లకు ఎక్కువ కూలీ ఎందుకు లభిస్తోంది? వివరించండి.
27. ''విశాఖపట్నం జనాభా పెద్ద ఎత్తున పెరుగుతోంది''. ఎందుకు?
28. కింద ఇచ్చిన పట్టికను పరిశీలించి విశ్లేషించండి.





## సెక్షన్ - IV

సూచనలు :

**కింది 5 ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలో రాయండి. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.**
**5 × 4 = 20 మార్కులు.**

29. **a.** విమానాశ్రయ నగరం అనగానేమి? దాని నిర్మాణ స్వరూపం ఏమిటి?
    **(లేదా)**
    **b.** భూగర్భ జలవనరులను అంతర్గత, బాహ్య ప్రవాహంలో ఏ ప్రక్రియ ఎక్కువగా ప్రభావితం చేస్తుంది?
30. **a.** ''భూగర్భ జలాల చట్టాలు పాతబడి పోయాయి. ప్రస్తుత కాలానికి సరైనవి కావు.'' ఈ వాక్యాన్ని సమర్థిస్తావా? వ్యతిరేకిస్తావా? వ్యాఖ్యానించండి.
    **(లేదా)**
    **b.** ''అక్షరాస్యతా రేటు ఒక దేశ అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది.''పై వాక్యంతో నీవు అంగీకరిస్తావా? విభేదిస్తావా? సమర్ధిస్తూ జవాబు రాయండి.

31. **a.** కింది క్లైమటో గ్రాఫ్ ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




i. ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదవుతుంది?

ii. జూన్, అక్టోబర్‌ల మధ్య అత్యధిక వర్షపాతం ఎందుకు నమోదవుతుంది?

iii. మార్చి, మే నెలల మధ్య ఉష్ణోగ్రత ఎందుకు ఎక్కువ?

iv. ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పునకు కారణమవుతున్న భౌగోళిక లక్షణాలను రాయండి. **(లేదా)**

**b.** కింది పట్టికను పరిశీలించి ప్రశ్నలకు సమాధానం రాయండి:

| రంగం | ఉపాధి | | స్థూల దేశీయోత్పత్తి | |
|---|---|---|---|---|
| | 1972-73 | 2009-10 | 1972-73 | 2009-10 |
| వ్యవసాయం | 74% | 53% | 43% | 17% |
| పరిశ్రమలు | 11% | 22% | 22% | 26% |
| సేవలు | 15% | 25% | 35% | 57% |

i. 1972-73లో ఏ రంగంలో ఉపాధి తక్కువగా ఉంది?

ii. ఏ రంగంలో స్థూల దేశీయోత్పత్తి తక్కువగా ఉంది?

iii. 2009-10లో స్థూల దేశీయోత్పత్తిలో ఏ రంగం రెండో స్థానంలో ఉంది ?

iv. 1972-73లో ఏ రంగంలో ఉపాధి ఎక్కువగా ఉంది?

32. **a.** అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగం ఎందుకు మెరుగైంది?

**(లేదా)**

**b.** అభివృద్ధి చెందిన దేశంగా మారటానికి మీకు గల ఆలోచన ప్రకారం భారతదేశం ఏం చేయాలో, లేదా ఏం సాధించాలో తెలపండి.

33. మీకు ఇచ్చిన భారతదేశ అవుట్ లైన్ పటంలో కింది వాటిని గుర్తించండి.

**Group - A**

i. భారతదేశం మధ్యగా పోయే అక్షాంశం

ii. నవీన ముడుత పర్వతాలు

iii. విద్యా విప్లవం సంభవించిన రాష్ట్రం

iv. కోహిమా రాజధానిగా ఉన్న రాష్ట్రం

**(లేదా)**

**Group -B**

i. ఎడారిలో ప్రవహిస్తున్న నది    ii. తూర్పు కనుమలు

iii. చోటానాగపూర్ పీఠభూమి    iv. కె 2 శిఖరం

## సమాధానాలు

### సెక్షన్ - I (½ = మార్కు)

1. హిమాద్రి
2. 82.30 డిగ్రీల తూర్పు రేఖాంశం.
3. రావి.
4. ఈశాన్య రుతుపవన కాలం : అక్టోబర్ – నవంబర్
5. i-c, ii- b, iii-a, iv-d.
6. అన్నీ సరైనవే.
7. హెక్టారు
8. పేదలలో కూడా అత్యంత పేదలకు
9. విత్తడం, కలుపు తీయడం,
   కోత, పోత, నూర్పిడి
10. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర
11. సేంద్రీయ వ్యవసాయానికి మారాలని నిర్ణయించుకున్న రెండో రాష్ట్రం : ఉత్తరాఖండ్
12. నీలగిరులు, వింధ్య పర్వతాలు, ఆరావళి పర్వతాలు, హిమాలయాలు

### సెక్షన్ -II (1 మార్కు)

13. **వ్యవస్థీకృత రంగం:**
    ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పనలున్న రంగాన్ని వ్యవస్థీకృత రంగం అంటారు. అంటే నిర్దిష్ట పనిగంటలు, వేతనం, స్థిర ఉపాధి గల రంగం.
    ఉదా: ప్రభుత్వ రంగం, ఐటీ కంపెనీలు.
14. i. 1951
    ii. జనాభాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు ఉండే స్త్రీల సంఖ్య ఆధారంగా లెక్కిస్తారు.
15. i. మూడు దేశాలు. అవి చైనా, భారత్, బంగ్లాదేశ్.
    ii. యమున, గాగ్రా, గోమతి, గండక్, కోసి
16. తొలకరి జల్లులు/‘‘మామిడి జల్లులు’’.
17. సేవారంగం
18. DDA అనగా ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ.
19. i. బాల్య వివాహాలు నివారించడం
    ii. కుటుంబ నియంత్రణను పాటించడం.
20. 1) అవును. శిలాజ ఇంధనాలను మండించడం, ప్లాస్టిక్‌ను విని యోగించడం ద్వారా.
    2) ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరే టర్లు వాడడం ద్వారా.
    3) రసాయన ఎరువులు, పురుగుమందులు అధిక మోతాదులో వాడడం ద్వారా.
    4) యుద్ధాలు, అణ్వస్త్ర ప్రయోగాలు చేయడం ద్వారా.
    ‘‘మనం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలన్నిటికి మానవుడే కారణం. ప్రకృతిలో నివసిస్తున్న ఇతర జంతువులు, పక్షులు కారణం కాదు.’’

### సెక్షన్ - III (2 మార్కులు)

21. 1) పశ్చిమ ఆసియా దేశాల్లో పెట్రోలియం సమృద్ధిగా లభిస్తుంది.
    2) వారికి గనుల్లో, ఇండ్లల్లో పనిచేయడానికి నైపుణ్యం లేని కార్మికులు కావాలి.
    3) నిర్మాణ పనులు, వంట పనులు, ఇంటి పనులు, పిల్లల సంరక్షణ, డ్రైవింగ్ వంటి పనులకు కార్మికులు కావాలి.
    4) నైపుణ్యంలేని కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తే సరిపోతుంది.
    5) ఉన్నత విద్య, వృత్తి అనుభవం గల వారికి అధిక జీతాలు ఇవ్వాలి.
    6) కాబట్టి, వారు భారత్ నుంచి నైపుణ్యం లేని కార్మికులనే కోరుకుంటున్నారు.
22. **పర్యావరణ పరిరక్షణపై ఏవేని నాలుగు నినాదాలు:**
    1) కాటన్ సంచులు ఉపయోగించండి-ప్లాస్టిక్ సంచులు మానండి.
    2) మొక్కలు నాటండి– ధరిత్రిని కాపాడండి.
    3) ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి – కాలుష్యాన్ని నివారించండి.
    4) మొక్కలు నాటండి– కాలుష్యాన్ని తగ్గించండి.
    5) కాలుష్యాన్ని నివారిద్దాం – ప్రగతిని సాధిద్దాం.
23. **భారత దేశ ప్రజలు – ప్రపంచీకరణ:**
    1) తమ నైపుణ్యాలను పెంపొందించుకున్నారు.
    2) అవకాశాలను అందిపుచ్చుకున్నారు.
    3) నాణ్యమైన వస్తువులను, తక్కువ ధరకు పొందగలుగుతున్నారు.
    4) మెరుగైన జీవన పరిస్థితులను ఏర్పాటు చేసుకోగలిగారు.
    5) భారత దేశ ప్రజల జీవన ప్రమాణం, కొనుగోలు శక్తి పెరిగింది.
24. **జాతీయ ఆహార భద్రత చట్టం:**
    1) జాతీయ ఆహార భద్రత చట్టం (Right to Food) 2013లో ఆమోదించబడింది.
    2) జాతీయ ఆహార భద్రత చట్టం తక్కువ ఆదాయ కుటుంబాలకు నెలకు వ్యక్తికి సబ్సిడీ ధరలకు 5 కేజీల చొప్పున ఆహారధాన్యాలను అందిస్తుంది.
    3) జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, అంగన్ వాడికి వచ్చే 1-5 సంవత్సరాల పిల్లలకు, బడికి వచ్చే 6-14 సంవత్సరాల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టాలి.
25. **కేరళలో ఎండోసల్ఫాన్ వివాదం:**
    1. 1976లో జీడి మామిడి తోటలను పురుగు నుంచి రక్షించటానికి కేరళ ప్రభుత్వం 15,000 ఎకరాల్లో ఎండోసల్ఫాన్ పిచికారీ చేయించింది.
    2. ఇది కేరళలో 25 సంవత్సరాలపాటు కొనసాగింది .
    3. ఎండోసల్ఫాన్ పిచికారీ వల్ల 5,000 మంది ప్రజలు చనిపోయారు.
    4. పురుగు మందులో 1% మాత్రమే పురుగు మీద ప్రభావం చూపుతుంది.
    5. మిగిలింది ఆహారం, నీళ్ల, పర్యావరణం ద్వారా తిరిగి మనలోకి చేరుతుంది.
    6. రాచల్ కార్సన్ డి.డి.టి. ప్రభావాన్ని వివరిస్తూ ‘‘సైలెంట్‌స్ప్రింగ్’’ పుస్తకాన్ని వ్రాసారు.
26. ఒక పనికి ఆడవాళ్ల కంటే మగవాళ్లకు ఎక్కువ కూలీ లభించడానికి కారణం:
    1) ఒకే పనికి ఆడవాళ్ల కంటే మగవాళ్లకు ఎక్కువ కూలీ లభిస్తోంది.
    2) దీనిని ప్రధానంగా మనం వ్యవసాయం రంగంలో చూడవచ్చు.
    3) దీనినే ‘లింగ వేతన తేడా’ అని అంటారు. దీనికి ప్రధాన కారణం స్త్రీల కంటే పురుషులు బలవంతులు కావడం.
    4) పురుషులు కష్టమైన పనులు, ఎండలో ఎక్కువసేపు చేయగలగడం. ఎక్కువ బరువులు మోయడంలో పురుషులు స్త్రీల కంటే మెరుగ్గా పనిచేస్తారు.
27. ‘‘విశాఖపట్నం జనాభా పెద్ద ఎత్తున పెరుగుతుంది’’ కారణం:
    1) విశాఖపట్నం నగరం ఒక ఓడరేవు గల నగరం.

2) ఇక్కడ అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాలు ఉన్నాయి.
3) అనేక మంది ప్రజలు ఉపాధి కోసం ఈ నగరానికి వలస వస్తున్నారు.
4) ఈ నగరంలో విద్య, వైద్యం, ఉపాధి, వినోదం అవకాశాలు ఎక్కువ.

28. **పట్టిక – విశ్లేషణ:**
1) భారతదేశంలో ఢిల్లీ, ముంబాయి, కోల్‌కత్తాలు మహానగరాలు.
2) వాటి జనాభా కోటి కంటే ఎక్కువ.
3) రెవిన్యూ గ్రామాలు, నివాసప్రాంతాల్లో జనాభా తక్కువ.
4) 70% భారత జనాభా గ్రామాల్లోనే నివసిస్తున్నారు.

## సెక్షన్ – IV (4 మార్కులు)

29. **a) విమానాశ్రయ నగరం – దాని నిర్మాణ స్వరూపం:**
1) విమానాశ్రయాలు విమానాశ్రయ నగర కేంద్రకంగా పని చేస్తాయి.
2) పెద్ద పెద్ద విమానాశ్రయ నగరాల చుట్టూ ఏర్పడే నివాస ప్రాంతాలను విమానాశ్రయ నగరాలు అంటారు.
3) ఇవి దాదాపు 25 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంటాయి.
4) విమానాశ్రయ నగరాలు అనేక పరిశ్రమలను ఆకర్షిస్తాయి.
5) ఇది ప్రపంచ మార్కెట్లో, శ్రామికులు, వస్తువులు, పారిశ్రామిక వేత్తలను కలుపుతుంది.
6) ఇక్కడ హోటల్, షాపింగ్, వినోదం వంటి అనేక సదుపాయాలను కల్పిస్తారు.
7) వ్యాపార సముదాయాలు, వ్యాపార పార్కులు నిర్మాణం జరుగుతుంది.

29. **b) భూగర్భ జలవనరులు – అంతర్గత, బాహ్య ప్రవాహం:**
1) అవపాతం, ఉపరితల ప్రవాహం, భూగర్భ ప్రవాహాలను అంతర్గత ప్రవాహాలంటారు.
2) భాష్పోత్సేకం, నేలలోపలి నుంచి వ్యవసాయానికి, గృహ, పారిశ్రామిక అవసరాలకు బయటకు తోడే నీళ్లను బాహ్య ప్రవాహం అంటారు.
3) బాహ్య ప్రవాహాల వలన భూగర్భ జల వనరులు ఎక్కువగా తోడేస్తున్నారు.
4) ఖనిజాల తవ్వకం, అడవుల నరికివేత వల్ల భూగర్భజల ప్రవాహ దిశల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి.
5) భూగర్భ జల మోతాదు ఆ ప్రాంతంలో ఉండే చెట్లపై ఆధారపడి ఉంటుంది.
6) చెట్లు లేకపోతే భూగర్భ జలాలు పునరుద్దరింపబడే అవకాశం లేదు.
7) భూగర్భ జలవనరులను బాహ్య ప్రవాహం ఎక్కువగా ప్రభావితం చేస్తుంది.

30. **a) ''భూగర్భ జలాల చట్టాలు పాతబడి పోయాయి. ప్రస్తుత కాలానికి తగవు.''**
1) అవును. భూగర్భ జలాల చట్టాలు పాతబడి పోయాయి.
2) నీటి వినియోగంపై ఉన్న చట్టాలు బ్రిటిష్ కాలం నాటివి.
3) ఆ రోజుల్లో నీటికొరత లేదు. కాబట్టి ఆ కాలానికి సరిపోయేవి.
4) ఇప్పుడు నీటి కొరత ఉంది కాబట్టి అదే చట్టాలు ఈ కాలానికి సరిపోవు.
5) ప్రస్తుతం భూగర్భ జలాలను విపరీతంగా తోడేస్తున్నారు.
6) భూగర్భ జలాల స్థాయి ప్రమాదస్థాయిని చేరుకున్నాయి.
7) భూగర్భ జల చట్టాలు ప్రస్తుత కాలానికి తగవు. పైగా అసంబద్ధమైనవి కూడా.
8) కాబట్టి అవి పాత బడిపోయాయి అని చెప్పవచ్చు.

30. **b) ''అక్షరాస్యతా రేటు ఒక దేశ అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది.''**
1) చదవడం, రాయడం వచ్చిన వారిని అక్షరాస్యులు అంటారు.
2) అక్షరాస్యత వ్యక్తిగత, దేశ ప్రగతికి ఉపయోగపడుతుంది. అక్షరాస్యత వ్యక్తికి నైపుణ్యాలను సమకూరుస్తుంది.
3) ఒక రైతు అక్షరాస్యుడైతే అతడు వ్యవసాయంలో వినూత్న పద్ధతులు ఉపయోగించగలడు.
4) ప్రజలు అక్షరాస్యులైతే రాజకీయంగా చైతన్యవంతులవుతారు.
5) అక్షరాస్యులైన ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించగలుగుతారు.
6) పేదరిక నిర్మూలనకు అక్షరాస్యత తోడ్పడుతుంది. తక్కువ అక్షరాస్యత దేశ ప్రగతికి ఆటంకమవుతుంది.

31. **a) క్లైమటో గ్రాఫ్ – సమాధానములు:**
i. ఆగస్టు
ii. నైరుతి రుతుపవనాల ఆగమనం వల్ల.
iii. ఆ నెలలో భారతదేశంలో వేసవికాలం కాబట్టి.
iv. 1) హైదరాబాదు దక్కను పీఠభూమిలో ఉంది.
2) పశ్చిమ కనుమలు, అరేబియా సముద్రాల మధ్య భూమికి, నీటికి గల సంబంధం.
3) నైరుతి రుతుపవనాల గమనం.

31. **b)**
i. పారిశ్రామిక రంగం
ii. వ్యవసాయ రంగం
iii. పారిశ్రామిక రంగం
iv. వ్యవసాయ రంగం

32. a) **అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగం మెరుగైంది:** వ్యవస్థీకృత రంగంతో పోలిస్తే అవ్యవస్థీకృత రంగం మెరుగైంది వ్యవస్థీకృత రంగంలో కింది సౌకర్యాలుంటాయి.
1) నిర్ధారిత పని, నిర్ణీత పనిగంటలు
2) నిర్ధారిత వేతనాలు
3) ఉద్యోగ భద్రత
4) భవిష్యనిధి,
5) అదనపు పనికి అదనపు వేతనం
6) ఆర్జిత సెలవులు
7) జీతంతో కూడిన సెలవులు, పెన్షన్
8) వైద్య ప్రయోజనాలు,

అవ్యవస్థీకృత రంగంలో ఇవేవీ ఉండవు. కనుక వ్యవస్థీకృత రంగమే మెరుగైంది.

32. **b) అభివృద్ధి చెందిన దేశంగా మారటానికి భారతదేశం సాధించాల్సినవి:**
1) జనాభా నియంత్రించాలి.
2) సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి.
3) అవినీతి నిర్మూలించి, పారదర్శక పాలన చేపట్టాలి.
4) ఉద్యోగితను పెంచాలి.
5) ధరల స్థాయిని నియంత్రించాలి.
6) వ్యవసాయం, పరిశ్రమలను అభివృద్ధి చేయాలి.
7) శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించాలి.
8) నిర్మాణాత్మక పెట్టుబడులు పెట్టి భవిష్యత్తుకు బాటలు వేయాలి.
9) అవస్థాపన సౌకర్యాలు అభివృద్ధి చేయాలి.

33. **a, b**

